

# మినీకథావీధి



## టిప్ టాప్

**పినిశెట్టి శ్రీనివాసరావు**

"[illegible]నం తిన్న రెండున్నర టిఫిన్ కి అర్ధరూపాయి టిప్పా? అంటే వన్ ఫిఫ్త్.... అంటే ట్వంటీ పర్సెంట్ అన్న మాట. ఏ గజిటెడ్ ఆఫీసర్ కూడా మీ అంత లిబరల్‌గా మనీ ఖర్చుపెట్టడు తెలుసాండీ?"

"ఒహ్హో! మైడియర్ వైఫ్. ఎప్పుడూ యిర్యోంగా టిప్పు? జన్మకో శివరాత్రి అని మా శ్రీకృష్ణ జన్మస్థానం లేదా మా ఆఫీసునుండి వెలుగుండగానే సాయంత్రం యింటికి చేరుకోవటం యెప్పుడో కాని వీలుపడదు. అల్లా యెప్పుడైనా వచ్చినా యిల్లా షాపింగుకు రావటం మరీ రేర్. అలా రేర్‌గా షాపింగ్‌కు బయల్దేరినప్పుడు ఇలా హోటల్‌కు వస్తాం. ఏదో మన సంతోషం కొద్దీ సర్వర్‌కి పావలా-అర్ధ టిప్పు ఇస్తాం. అయినా ప్రక్కన నువ్వున్నావని అర్ధ రూపాయి ఇచ్చాను కాని, నేనొక్కడినే అయితే పావలానే ఇచ్చేవాడ్ని. అయినా ఇంత చిన్న విషయానికి అంతగా పట్టించుకోవడం ఐ డోంట్ లైక్."

"హ్హా! అసలు మీకు డబ్బు విలువ తెలుస్తుంటేగా?"

"అవునవును. ఉద్యోగం చేసి డబ్బు సంపాదిస్తుంది నువ్వు కదూ పాపం."

"నేనలా అన్లేదే. ఉద్యోగం చేస్తుంది మీరే. మీరే సంపాదిస్తున్నారు. కానీ, మీరు తెచ్చిచ్చిన ఆ డబ్బును ఖర్చు పెట్టేదే నేను. అందుకే నాకు తెలుసు ధరలు రోజు రోజుకూ ఎలా పెరిగిపోతున్నాయో? ప్రతి పైసాకి ఎంత విలువుందో."

"అబ్బబ్బ. హోమ్ మినిస్టర్‌గారూ ఇంక చాలించండి మీ సాధింపు. ఈసారి ఆ హోటల్‌కి వెళ్ళినప్పుడు. సర్వర్‌నడిగి ఇవ్వాళ మనం ఇచ్చిన టిప్పు అడిగి తీసుకుందాం. ఇంక మాట్లాడకుండా కూర్చో."

"మీకు నేనిలా ఎంత పోరినా తెలిసిరాదులెండి. ఇంకో నాలుగేళ్ళుపోతే ముగ్గురు పిల్లలు పుట్టుకొస్తే అప్పుడు తెలుస్తుంది డబ్బు విలువ. ఆ నలుగురూ ఆడపిల్లలే అయితే... అబ్బాయిగారిపని అప్పుడు తెలుస్తుంది. షేవింగుకూడా మానేసి సేవింగు మొదలు పెడ్తారు."

"స్టాప్....స్టాప్. ఒక్క సందేహం. నాకు నలుగురుపిల్లలు పుట్టాలంటే నీ కోపరేషన్ కూడా వుండాలికదా మరి."

"ఊ! చాల్లేండి. మరీ పోకిరీగా తయారవుతున్నారీమధ్య మీరు. అవతల రిక్షా వాడు వింటాడని కూడా లేకుండా.... సిగ్గు విడిచి మాట్లాడుతున్నారు."

"రిక్షా వాడికి మన భాష అర్థం అవ్వదులే మై స్వీట్. అయినా ఈ "పోరి"ని కట్టుకున్నాకేగా నేను "పోకిరీ"గా తయారయింది."

"ఊ!......"

రిక్షా ఇల్లు చేరింది. లత - మధులు రిక్షా దిగి చేతులో బట్టల ప్యాకెట్లతో లోపలికి నడిచారు.

* * *

"ఏమండీ! నా పట్టు చీర ప్యాకెట్ కనపట్టం లేదండీ."

"సరిగ్గా వెతుకు. కంగారుపడక. నిజమేనా? జోక్ చేస్తున్నావా?"

"అయ్యో రామ. నిజమేనండి. అంతా వెతికాను. రిక్షాలోకాని వదిలేశామేమోనని అనుమానంగా వుంది."

"లేదులేదు. రిక్షా దిగాక. డబ్బులిచ్చే ముందు నేనే పరీక్షగా చూశాను. రిక్షాలో ఏం వదిలేయలేదు మనం"

"మరైతే హోటల్లోకానీ....?"

"అయ్యుండొచ్చు. పోండి నేను వెళ్ళొస్తాను"

"నేనూ వస్తాను. మీరైతే సరిగ్గా అడగలేరు. డబాయించలేరు."

"సరే పద".

హోటల్ 'అప్సర' ముందు రిక్షా దిగి, గబగబా నడుచుకుంటూ 'కేష్ కౌంటర్' దగ్గరకు వెళ్లారు లత-మధులు.

ఇంతలో సర్వర్ పరుగెత్తుకుంటూ వచ్చి, "సార్ ఇందాక ప్యాకెట్ మర్చిపోయారని చెప్పానే అది వీరిదే. ఇచ్చేయండి సార్." అన్నాడు కేష్ కౌంటర్‌లో కూర్చున్న హోటల్ ప్రొప్రయిటర్ మనిషితో.

ప్యాకెట్ అందుకుని, "అన్ని హోటల్స్‌లో స్టాఫ్ మీవాళ్ళలా నిజాయితీగా వుంటే, కస్టమర్స్‌కు ఏ భయం వుండదు." అంటూ ఓ కాంప్లిమెంటరీ రిమార్క్ వదిలేసి బయటపడ్డారు లతా-మధులు.

ఆ తర్వాత రిక్షాలో ఇంటికివస్తూ—

"ఏవండీ, మీ సర్వర్ బుద్ధి నిజంగా 'టాప్' అనుకోండి. అందుకే మీరు చూడకుండా ఓ 'ఫైవ్' ఇచ్చానతనికి."

"అమ్మో రెండువందల ఏభై రూపాయల చీరకు- ఐదు రూపాయలే టిప్పు? అంటే ఎంత పర్సెంటంటావు?"

"దాన్ని టిప్పు అనకు. అతని నిజాయితీకి మెచ్చి...."

"ఓ అర్థమైంది 'టాప్' కదూ అంటారు."

లత, మధుతో జతకలిపి టిప్-టాప్‌గా నవ్వేసింది.



## కడుపు నిండని కథ

**సి. హెచ్. మధు**

ఊళ్ళారులో నేనా హోటల్‌కు వెళ్ళటం రెండవసారి

మూడు రూపాయిల మీల్స్ టికెట్ తీసుకొన్నాను. రెండు రూపాయల టికెట్ కూడా వుంది. కాని ఆ టికెట్‌కు పూరీ లివ్వరు. నాకు పూరీలంటే యిష్టం.

మీల్స్ చెయటానికి కుర్చీపైన

కూర్చున్న తర్వాత నాకు ఎదురుగా వున్న బాబు మీద దృష్టి పడింది. బనీను. మోకాళ్ళ వరకూ చిన్న పంచె, నూనెలేని వెంట్రుకలు. ఆకలిగా వున్నాడేమో ఆవు రావురుమంటూ తింటున్నాడు.

నేను పూరీలు తిని అన్నం కొరకు వెయిట్ చేసున్నాను. నాకు అన్నం వేసి వెళ్ళిపోతుండగా, ఆ బాబు అన్నాడు "నాకూ కొంచెం అన్నం వేయి"

"నీది ప్లేట్ మీల్స్, అన్నం దొరుకదు" అనేసి వెళ్ళిపోయాడు.

ప్లేట్ మీల్స్ రెండు రూపాయలు. అర చెయ్యిలా వుండే ప్లేట్ నిండా రెండు రూపాయలకు అన్నం పెడతారు.

ఇంకెవరికో అన్నం వేయటానికి సప్లయర్ వచ్చాడు. బాబు అలాగే కూర్చుని వున్నాడు. సప్లయర్ రాగానే బాబు మళ్ళీ అన్నాడు "నాకు కడుపు నిండలేదు. అన్నం వేయి."

ఆ మాటలో రిక్వెస్టు లేదు. పైసలిచ్చానన్న ధీమా వుంది. ఆకలి నిజాయితీ వుంది.

మళ్ళీ అన్నాడు సప్లయర్. "రెండు రూపాయలకు అంతే అన్నం దొరుకుతుంది."

పక్కగావున్న ఆ బాబు రివ్వున కుర్చీ నుండి లేచి అన్నంచేతిని అలా అలా త్రిప్పుతూ "రెండు రూపాయలకు ఇంతే అన్నం దొరుకుతుందా? మావూళ్ళో, మా ఇంట్లో అయితే రెండురూపాయల బియ్యం నాలుగుపూటలు తినేవాడ్ని." అరిచినంత పనిచేశాడు.

"ఎప్పుడూ హోటల్‌కు వచ్చినట్టుగాలేదే వీడు"- అన్నాడు నా పక్కన భోంచేస్తున్న వ్యక్తి.

"వాడూ వీడూ అనకు. నీ జీతగాడ్ని కాదు. నాకు హోటల్‌కు రావల్సిన పని పడ లేదు. విత్తనాలు కొనుక్కోవాలని వచ్చాను. ఆకలేస్తే హోటల్‌కు వచ్చాను. మీకు కడుపు నిండింది. మీరు అలాగే మాట్లాడతారు. నాకు కడుపునిండలేదు. అది కాదు కానీ నాకు తెలిసే అడుగుతున్నాను? రెండురూపాయలకు దోసెడుఅన్నమేనా?" అంటూ వెళ్ళి చెయ్యి కడుక్కోబోతుండగా— నేనన్నాను "రెండు రూపాయలు నేనిస్తాను. ఇంకో ప్లేట్ అన్నం తీసుకో."

"నేనంటున్నది అదికాదు బాబూ. చదువుకున్నోళ్ళు మీకు ఏమర్థమైతుందో ఏమో? రెండు రూపాయల అన్నముందా ఇది? - నాలుగు పూటలు తినేవాడ్ని. నా రెండూ నష్టమయ్యాయి. నీ రెండూ నష్టమెందుకూ?" అంటూ చెయ్యి కడుక్కొన్నాడు. ●



# చివరికి మిగిలింది

డా॥ వి.వి. సత్యనారాయణ

గోవిందం అరవిందంలా ఉంటాడు. మంచి చదువుంది, అంతకు మించిన ఉద్యోగముంది. లక్షాధికారి కాని, ఇంకా పెళ్ళికాలేదు.

సాయంత్రం ఆరున్నరవుతోంది. నేనూ పానకాలూ, హనుమంతూ క్లబ్బులో కూర్చున్నాం. వాడింకా రాలేదు.

వాడ్నెలాగైనా ఓ యింటివాడ్ని చేసెయ్యాలని గట్టిగా నిర్ణయించుకుని, ఆ నిర్ణయాన్ని వాడిచెవిలో వెయ్యాలని ఆత్రంగా ఎదురు చూస్తున్నాం.

ఏడవుతోందనగానే వాడు "హలో" అంటూ వచ్చాడు.

"ఏరా ఇంత ఆలస్యం? పెళ్ళి చూపులేనా?" అని అడిగాను.

"కరెక్ట్!" అన్నాడు ఓ రాత్‌మన్స్ నోట్లో పెట్టి. రాన్సన్ గాస్ లైటర్‌తో వెలిగిస్తూ.

"నచ్చలేదు కదూ?" అడిగేడు హనుమంతు.

"కరెక్ట్!"

"ఏం, బాగులేదా?" పానకాలు అడిగాడు.

"అఫ్‌కోర్సు.... బ్యూటిఫుల్ గర్ల్. బట్ ... నాకు కనీసం ఐదూ నాలుగుండాలి కదా!"

"సరే! మేవంతా ఓ నిర్ణయాని కొచ్చేం యివ్వాళ. విను. నీతోటి వాళ్ళం మేవంతా పెళ్ళిళ్ళుచేసుకుని ముగ్గురేసిని కనేసి స్టాప్ చేసి సంసారాన్నీదలేక ఛస్తున్నాం. నువ్వు చేసుకోకుండా తమాషా చూస్తున్నావు. ఓ నెల్లోజుల్లో పెళ్ళి చేసుకోకపోతే నీముఖం చూపించకు. ఇది వార్నింగనుకో" అన్నాడు పానకాలు.

"నేనేం చెయ్యను. ఓ పాతిక దాకా చూశాను. పొడవుగా ఉంటే రంగుండదు. రంగూ, పొడుగూ వుంటే తగిన ఒళ్ళుండదు. ఒళ్ళు ప్రొపోర్షనేట్‌గా వుంటే అందం వుండదు. అందం వుంటే ఒహాటే లావు, లేదా సన్నం! నాకు చూసే ఓపిక పోయింది." వాడు కుర్చీలో చేరబడిపోయేడు ఇంకో రాత్‌మన్స్ నోట్లో పెట్టుకుంటూ.

"సరే! నీ బదులు మేం చూస్తాం. ఇష్టమేనా?

"ఓకే. స్పెసిఫికేషన్స్ తెలుసుకదా? మా నాన్నకి డబ్బు కావాలి. మా అమ్మకి వంటా వార్పూ కావాలి. మరి నాకు.... అతి చక్కనిది, మరీ లావు, మరీ సన్నం కాకుండా ఐదడుగుల నాలుగంగుళాలకి తక్కువ కాకుండా ఉండాలి. అన్నట్టు మరిచిపోయేను.... గ్రాడ్యుయేట్ అయ్యుండాలి. మా మావయ్యతోవెళ్ళి చూడండి నచ్చితే నేను చూస్తాను."

"ఏరా శాస్త్రీ! నువ్వు చూస్తావా?" పానకాలు నావేపు చూశాడు.

"మా ఆవిడకి తుమ్మితే అనుమానం. నా కోసం కాదులేవే అన్నా నమ్మి చావదు" అన్నాను.

"నువ్వేరా హనుమంతూ?"

"నా కళ్ళకంతా బాగానే కనిపిస్తారు."


**Join your children in**

**CRWELL SCHOOL**

**English Medium**

For efficient coaching and individual attention
for
the entrance test - Sainik School, KORUKONDA.
Also
From Pre- Kg to 7th Std

**PRINCIPAL.**